

www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 18 డిసెంబర్ 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





'వీఆర్‌సి'లో ప్రాంతీయ విద్యా కేంద్రం

నెల్లూరు : కేంద్ర ప్రాంతీయ విద్యా కేంద్రాన్ని తాత్కాలికంగా నగరంలోని వి ఆర్ సి కళాశాలలో నిర్వహణకు అవసరమైన భవనాన్ని అన్నివసతులతో సిద్ధం చేయాలని కేంద్ర పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి సంజయ్ కుమార్ సంబంధిత అధికారులకు సూచించారు. ఆదివారం జాతీయ విద్యా సదస్సును ప్రారంభించిన అనంతరం వీఆర్‌సి కళాశాలను సందర్శించారు. జిల్లా యంత్రాంగం రీజనల్ విద్యా కేంద్రం కోసం వీఆర్‌సిలో గుర్తించిన గదులను కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి కి చూపించి, వసతి వివ రాలను కలెక్టర్ ఎం హరి నారాయణన్ ఆయనకు వివరించారు. స్థానిక దర్గా మిట్టలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఆయన వెంట విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, ఎన్సీఈఆర్టీ డైరెక్టర్ దినేష్ ప్రసాద్ సక్లాని, విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్, కలెక్టర్ ఎం హరి నారాయణన్, జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్, మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్, సమగ్ర శిక్ష ఎస్‌పిడి బి.శ్రీనివాసరావు ఉన్నారు.



వీఆర్‌సిలో భవన వసతులను పరిశీలిస్తున్న సంజయ్‌కుమార్

విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ కృషి భేష్..!

కేంద్ర పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి సంజయ్‌కుమార్



మాట్లాడుతున్న సంజయ్‌కుమార్

ప్రజాశక్తి-నెల్లూరు : పాఠశాల విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు భేష్‌గా ఉన్నాయని భారత ప్రభుత్వ పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని కస్తూరిబా కళాక్షేత్రంలో రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో 'పాఠశాల విద్య కోసం జాతీయ పాఠ్య ప్రణాళిక చట్రం' అనే అంశంపై రెండు రోజులపాటు జరిగే జాతీయస్థాయి విద్యా సదస్సు ప్రారంభమైంది. భారత ప్రభుత్వ పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి సంజయ్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును లాంఛనంగా ప్రారంభించారు. సదస్సులో సంజయ్ కుమార్ తోపాటు, రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, జాతీయ విద్యా పరిశోధన శిక్షణ సంస్థ (ఎన్‌సిఈఆర్‌టి) డైరెక్టర్ దినేష్ ప్రసాద్ సక్లాని, రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్ తది తరులు పాల్గొన్నారు. తొలుత కళాక్షేత్రంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మనబడి, నాడు - నేడు, ప్రధానమంత్రి పోషన్ - జగనన్న గోరుముద్ద, అభ్యాసనాభివద్ధి కార్యక్రమం, జగనన్న విద్యా కానుక తదితర ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను సంజయ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ సదస్సునుద్దేశించి మాట్లాడుతూ రాబోయే 25 ఏళ్లలో అభివద్ధి చెందిన దేశంగా భారతదేశం అవతరిం చడానికి జాతీయ నూతన విద్యా విధానం- 2020 చోదకశక్తిగా పని చేస్తుందన్నారు. జాతీయ విద్యా విధానం అమలులో భాగంగా పాఠశాల విద్య కోసం జాతీయ పాఠ్య ప్రణాళిక చట్రం పై జాతీయస్థాయి సదస్సును భాషా ప్రయోక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆద్యుడయిన శ్రీ పొట్టి శ్రీరాములు నడయాడిన నెల్లూరులో నిర్వహించడం సంతోషకరమన్నారు. వివిధ రకాల భాషలు, విభిన్న సంస్కృత కలబోత అయినటువంటి భారతదేశ సమగ్రత, ఔన్నత్యం ఎంతో గొప్పదన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసకొచ్చిన నూతన విద్యా విధానం భారతీయ సమాజానికి డిఎన్‌ఎ లాం టిదన్నారు. రాష్ట్రంలో విద్యకు ప్రాముఖ్యతనిస్తూ నాడు-నేడు పథకం ద్వారా మౌలిక వసతులను కల్పిస్తూ పాఠశాలల రూపురేఖలు మార్చడంపై సంతోషం వ్యక్తం చేశారు. జాతీయ విద్యా పరిశోధన శిక్షణ సంస్థ డైరెక్టర్ దినేష్ ప్రసాద్ సక్లాని మాట్లాడుతూ ప్రాంతీయ విద్యా సంస్థ కేంద్రం నెల్లూరులో ఏర్పాటు చేసిన తరుణంలో చారిత్రక విద్యా సదస్సుకు వేదిక అవడం సంతోష కరమన్నారు. రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ రాష్ట్రంలో పాఠశాల విద్యలో తీసుకువచ్చిన మార్పులు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. చివరగా పాఠశాల భద్రత, కేరీర్ గైడెన్స్ గురించి తెలియజేసే జ్ఞాన జ్యోతి, జ్ఞాన ప్రకాష్ పుస్తకాలను ఆవిష్కరించారు. భారత ప్రభుత్వ పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి సంజయ్ కుమార్ ను సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కుర్మానాథ్, కార్పొరేషన్ కమీషనర్ వికాస్ మార్మత్, ట్రైనీ కలెక్టర్ సంజనా సింహ, నెల్లూరు ప్రాంతీయ విద్యా కేంద్రం డైరెక్టర్ శ్రీకాంత్, రాష్ట్ర నలుమూలల నుండి జిల్లా విద్యాశాఖ అధికారులు, ఆర్జెడీలు, డైట్ కళాశాల ప్రిన్సిపాల్స్, జిల్లాలోని ఎంఈఓలు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

యుటిఎఫ్ 49వ కౌన్సిల్ సమావేశాలు



మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - కోవూరు : మండలంలోని పడుగుపాడు ప్రాంతంలోని పుచ్చలపల్లి సుందరయ్య భవన్ నందు జిల్లా యుటిఎఫ్ 49 కౌన్సిల్ సమావేశాలు ఘనంగా నిర్వహించారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్థాపించి 50 ఏళ్లు పూర్తి కావస్తున్న తరుణంలో స్వర్ణోత్సవ ప్రారంభ సభగా ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లుగా నాయకులు పేర్కొన్నారు.ఈ సమావేశాలకు యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.వి.శేషులు, చలపతి శర్మ హాజరై ప్రారోభోత్సవ ఉపన్యాసం చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్ నవకోటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శులు ఎస్ఎస్ నాయుడు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాదయాత్రల సమయంలో, ఎన్నికల ప్రచార సమయంలో ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు చేసిన హామీలను అనుసరించి ఒపిఎస్ విధానం అమలు చేయాలని, లేని పక్షంలో రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ సమయంలో ఓట్ ఫర్ ఓపిఎస్ అన్న నినాదంతో సమావేశ మందిరం మారుమోగింది. ఈ సమావేశానికి ముందుగా కళాకారుల బృందం ఆలపించిన గేయాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సమావేశం ప్రారంభోత్సవానికి ముందుగా యుటిఎఫ్ రాష్ట్ర కార్య దర్శులు పుచ్చలపల్లి సుందరయ్య భవన్ ఆవరణంలో మ్రోగించిన డమరుక వాయిద్యాలతో స్వర్ణోత్సవ సభ ప్రారంభ మైంది. అనంతరం యుటిఎఫ్, ఎస్‌టియు పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కె. కష్టారెడ్డి పాల్గొని తమ సందేశాన్ని వినిపించారు. ఇందిరా డెంటల్ హాస్పిటల్ కు చెందిన డాఎం వివేకానంద రెడ్డి ని సన్మానించారు. తదుపరి జిల్లా ప్రధాన కార్య దర్శి చలపతిశర్మ కార్యదర్శి నివేదికను, కోశాధికారి మురళీధరరావు ఆర్థిక నివేదికను, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఈవి నారాయణ ఆడిట్ నివేదికను కుటుంబ సంక్షేమ నివేదిక - ఆర్థిక నివేదికలను కార్యదరిళ్ల బి.శివప్రసాద్, కోశాధికారి బి. రాజేష్ బాబు ప్రవేశ పెట్టారు. అనంతరం మండలాల వారిగా చర్చలు జరిగాయి. అనంతరం నూతన కెన్సిల్ ను ఎన్నుకోవ డం జరిగింది.



ప్రజా ఉద్యమాలకు మీడియా అండగా నిలవాలి

ప్రముఖ విశ్లేషకులు సతీష్‌చంద్ర



ప్రజాశక్తి-నెల్లూరు : చరిత్రను వక్రీకరించి ప్రజలను మానసిక బానిసత్వంలోకి నెడుతున్నారనిపట్ల ప్రముఖ కవి విశ్లేషకుడు విమర్శకుడు సతీష్ చంద్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మీడియా ప్రజా ఉద్యమాలకు అండగా నిలవాల్సిన అవసరముందని ఆయన పేర్కొన్నారు. పిడిఎస్‌యు 23వ రాష్ట్ర మహాసభలు నగరంలో గత మూడు రోజులుగా జరుగుతున్నాయి. శనివారం విద్యార్థి, యువతరంపై మీడియా ప్రభావం అనే అంశంపె సతీష్ చంద్ర మాట్లాడారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్రాల్లో నిరుద్యోగం చాలా తీవ్రమైన సమస్యగా ముందుకు వచ్చిందన్నారు. దాని ఫలితంగా వందలాది మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. దీని వెనుక పాలకుల వైఫల్యాన్ని ఎత్తిచూపాల్సిన మీడియా భజన మీడియా గా మారడం మరింత ఆందోళన కలిగిస్తుందన్నారు. తెలం గాణ ఎన్నికల్లో బర్రె లక్క ఎన్నికల్లో నిలబడిన సందర్భంగా ప్రసార మాధ్యమాలలో వచ్చిన విశేష ఆదరణ నిరుద్యోగానికి నిలువుటద్దంగా అర్థం చేసుకోవాలన్నారు. మోడీ నూతన విద్యా విధానం 2020 పేరుతో తీసుకొస్తున్న విద్యా విధానంలో తరగతి గదిని హిందూ మత రాజ్యం ఏర్పాటుకు సాధనంగా వాడుకుం టున్నారన్నారు. అలాగే విద్యని ప్రజల హక్కుగా కాకుండా సామ్రాజ్యవాదం కంపెనీల ప్రయోజనాలకు పెట్టు బడులకు కేంద్రంగా ఉపయోగించే లక్ష్యంతో ప్రవేశపెడుతున్నారన్నారు. ఈ సదస్సుకు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్ కిరణ్ కుమార్ అధ్యక్షత వహించారు. వేదికపై రాష్ట్ర అధ్యక్షులు యు గనిరాజు ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ జాతీయ కన్వీనర్ ఎం రామకష్ణ ఉన్నారు.

2024 ఎన్నికల్లో వైసిపిని సాగనంపాలి

జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు



మాట్లాడుతున్న నాగబాబు

నెల్లూరు అర్బన్ : రానున్న ఎన్నికల్లో అధికార వైసిపిని ఇంటికి సాగనంపాలని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రెండు రోజల పర్యటన నిమిత్తం శనివారం నెల్లూరు వచ్చిన ఆయన నియోజకవర్గాల వారీగా పార్టీ శ్రేణులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా రెండో రోజు ఆదివారం రవీంద్రనాథ్ ఠాగూర్ ఫంక్షన్ హల్లో పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్‌తో కలిసి సూళ్లూరుపేట , కోవూరు , నెల్లూరు సిటీ నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కొణిదెల నాగబాబు మాట్లాడుతూ పార్టీ శ్రేణులు కలసికట్టుగా పార్టీ అభివద్ధికి కృషిచేయాలన్నారు. జనసేన- టిడిపి కూటమిలో భాగంగా ఎవరికి వచ్చినా అందరూ కలిసి వైసిపిని ఎదుర్కోవాలని సూచించారు. మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాఫియాకు వ్యతిరేకంగా టిడిపి నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పోరాడుత ున్నారన్నారు. ఆయనకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నామన్నారు. అభివద్ధిని పక్కన పెట్టి కేవలం సంక్షేమం పేరుతో వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసిందదన్నారు. ఆ ఖాళీని భర్తీ చేయాలంటే కనీసం దశాబ్దకాలం పడుతుందన్నారు. దేవాలయంలాంటి శాసన సభలో బూతులు మాట్లాడటం, స్టేజ్ మీద డ్యాన్స్ లు వేయడం తప్ప వైసిపి నాయకులకు ప్రజా సమస్యలు పట్టవని విమర్శించారు ఈ జిల్లాకు చెందిన ఓ నేత గతంలో పోలవరాన్ని ఏడాదిలో పూర్తి చేస్తామన్నారని, తొందరెం దుకంటూ అప్పట్లో వ్యంగ్యంగా మాట్లాడారని, ఆ తర్వాత ఆయన కనిపించకుండా పోయారని ఎద్దేవా చేశారు.కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్ , జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ , జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కారంపూడి కష్టారెడ్డి , చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏటూరి రవి కుమార్ , రాష్ట్ర నాయకులు పావుజెన్నీ చంద్రశేఖర్ , పవన్ కళ్యాణ్ యువత జిల్లా అధ్యక్షులు గుడి హరి రెడ్డి , జనసేన జిల్లా ఉపాధ్యక్షులు బద్దిపూడి సుధీర్, నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ , సూళ్లూరుపేట నియోజకవర్గ ఇంచార్జి ఉయ్యాల ప్రవీణ్ , కోవూరు నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శ్రీనివాసులు రెడ్డి , జనసేన రాష్ట్ర నాయకులు కొట్టే వెంకటేశ్వర్లు, సుందర రామిరెడ్డి , లీగల్ సెల్ అధ్యక్షుడు చదలవాడ రాజేష్ తదితరులు పాల్గొన్నారు. , ఐటీ వింగ్ అధ్యక్షుడు నక్కా శివకష్ణ , జనసేన నాయకులు కాకు మురళి , హేమ చంద్ర యాదవ్ , శరవణ , షాజహాన్ , వీర మహిళలు నాగరత్నం , షేక్ అలియా, సుభాషిణి , కష్ణవేణి ఉన్నారు.

ఇళ్ల మధ్య మద్యం షాపు సరికాదు : సిపిఎం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

జనావాసాల నడుమ మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే ఉద్యమిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ డిమాండ్ చేశారు. నెల్లూరు రూరల్ మండలం నరుకూరు-నారాయణ రెడ్డి పేట గ్రామాల మధ్య మద్యం దుకాణం ఏర్పాటు ప్రయత్నానికి వ్యతిరేకంగా ప్రజలు సిపిఎం, టిడిపి, జనసేన పార్టీల మద్దతుతో గత వారం నుంచి ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. ఆదివారం శిబిరాన్ని మూలం రమేష్ సందర్శించారు. అయన మాట్లాడుతూ నిబంధనలను తుంగలో తొక్కి ఇళ్ల మధ్య మద్యం దుకాణం ఏర్పాటుకు యత్నించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాందీ షాపు వద్దంటూ గత వారం రోజులుగా ప్రజలు ఆందోళన చేస్తున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు స్పందిం చకపోవడం ఏమిటిన ప్రశ్నించారు. ఇళ్ల మధ్య మద్యం ఏర్పాటు ను వ్యతిరేకిస్తూ ఏడు రోజుల నుంచి ఆందోళన కొనసాగుతోంది. కార్యక్మమంలో సిపిఎం మండల కార్యదర్శి వేగూరు వెం కయ్య, సీఐటీయూ కార్య దర్శి మారుబోయిన రాజా, ఐద్వా ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

విరాళం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు గ్రామ దేవత అంకమ్మ తల్లి దేవాలయం పున నిర్మాణంలో భాగంగా ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి పిలుపుమేరకు భక్తులు, దాతలు విరాళాలు అందించటం అభినం దనీయమని కొండూరి వసంతరావు తెలిపారు. ఆదివారం కందుకూరు వాస్తవ్యులు గుర్రం శేషగిరిరావు భార్య శ్రీ లక్ష్మమ్మ ల కుమారులు మహేష్ కుమార్ వారి భార్య హిమబిందు సుమన్ కుమార్ వారి భార్య నాగలక్ష్మి చైతన్య అనివేటి మండపం నిర్మాణానికి రూ. 26,116 కమిటీ సభ్యులకు అందజేశారు. ఆవుల మాధవరావు పాల్గొన్నారు.

ఇంటింటా 'ఇంటూరి' ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు : బాబూ ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 24, 25 వార్డుల పరిధిలోని ఎర్రవడ్డిపాలెం, గుర్రంవారిపాలెం ఉత్తరం వైపు ప్రాంతాల్లో టిడిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం విస్తత ప్రచారం నిర్వహించారు. టిడిపి మినీమేనిఫెస్టో వివరిస్తూ కరపత్రాలు, ష్యూరిటీ బాండ్లను స్థానికులకు పార్టీ నాయకులు అందజేశారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షులు మదిరి మధు, గుర్రం మాల్యాద్రి, శ్రీపతి మురళీకష్ణ,పి.బీమా, మదిరి వెంకటేశ్వర్లు, షేక్ ఖాజావలి, వీరబ్రహ్మం, కొండలరావు, బ్రహ్మయ్య, శీను, నరసింహ, గుర్రం మల్లికార్జున, కిషోర్, శంకర్, మురకొండ రామారావు, నవులూరి కొండయ్య, అబ్బూరి ప్రసాద్, పెంట్రాల సుబ్బారావు, చిట్టాబత్తిని మాలకొండయ్య ఉన్నారు.

ఎస్‌టియు కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-కందుకూరు : ఎస్‌టియు 77వ కందుకూరు ప్రాంతీయ కౌన్సిల్ సమావేశాలు గద్దగుంట వెంకటేశ్వర్లు అధ్యక్షతన కందుకూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగాయి. ఈ కార్యక్ర మానికి ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చిన రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్ , సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడారు. ఎన్నికల అధికారిగా పి కిష్టయ్య, ఎన్నికల పరిశీలకులుగా వై అశోక్ బాబు వ్యవహరించారు. కందుకూరు మండల అధ్యక్షులుగా ఎస్.కె ఆరిఫ్, గల్లా వెంకట్రావు, ఆర్థిక కార్యదర్శిగా భూమా శీను ఎన్నికయ్యారు. మండలాల వారీగా అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకున్నారు. సిహెచ్ ఆదినారాయణ,వి మురళి, అవిబుల్లా, ఉపాధ్యాయ వాణి జిల్లా కన్వీనర్ యన్. మాల్యాద్రి,సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సురేష్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఆనంద్ ఉన్నారు.

వధూవరులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణానికి చెందిన దామచర్ల వెంకటరమణయ్య, అనురాధ కుమారుడు చరణ్ కుమార్, మాలతి వివాహం ఆదివారం అలా వారి కల్యాణ మండపంలో జరిగింది. కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరావు, వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వడ్డెళ్ల రవిచంద్ర, మంగపాటి శ్రీనివాసరావు ఉన్నారు.

మాజీ మంత్రి నారాయణకు సన్మానం

ప్రజాశక్తి -నెల్లూరు సిటీ : ప్రముఖ డ్యాన్స్ మాస్టర్ జానీ ఆదివారం మాజీ మంత్రి పొంగూరు నారా యణను నెల్లూరులోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఆది వారం మర్యాద పూర్వకంగా కలిశారు. నారాయణకు డ్యాన్స్ మాస్టర్ జానీ పుష్ప గుచ్చం అందజేసి సత్కరించారు. అనంతరం పలు విష యాలపై వారు చర్చించు కున్నారు. డ్యాన్స్ మాస్టర్‌గా మరింత ప్రతిభ చూపి ఉన్నతస్థితికి రావా లంటూ జానీకి నారాయణ సూచించారు. జనసేన నేత గునుకుల కిషోర్ ఉన్నారు.

ప్రకృతి సంపద దోపిడీ : సోమిరెడ్డి

ప్రజాశక్తి -పొదలకూరు

జిల్లాలో వైసిపి నాయకులు ప్రకతి సంపదను బరితెగించి దోచు కుంటున్నారని టిడిపి నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గత కొద్ది రోజులుగా పోరాటం చేస్తున్నారు. కోట్ల విలువైన క్వార్ట్జ్‌ను అక్రమంగా తవ్వి తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తాటిపర్తి పంచాయతీ పరిధిలోని రుస్తుం, భారత్ మైకా గనుల్లో క్వార్ట్జ్ తవ్వకాలను శనివారం ఆయన పరిశీలించారు. గనులకు సమీపంలోనే 50 గిరిజన కుటుంబాలు ఉన్నాయని, పేలుళ్ల ధాటికి రాళ్లు ఎగిరి వారి ఇళ్లపై పడుతున్నా అక్రమార్కులు పట్టిం చుకోవడం లేదన్నారు. భారీ స్థాయిలో అక్రమాలు జరుగుతున్నా పోలీసులు, రెవెన్యూ, గనుల శాఖ అధికారులు పట్టించుకోకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. . శనివారం రాత్రి మైన్ వద్దకు వెళ్లిన సోమిరెడ్డి ఆదివారం కూడా అక్కడే బైఠాయించారు. అధికారులు వచ్చి అక్రమ మైనింగ్‌ను అడ్డుకుని, వాహనాలను సీజ్ చేసే వరకు ఆందోళన విరమించేది లేదని భీష్మిం చుకూర్చున్నారు. ఆదివారం ఉదయం,మధ్యాహ్నం రాత్రి అక్కడే బస చేసి అక్రమ మైనింగ్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని సోమిరెడ్డి సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా చేరుకుని నిరసన చేపట్టారు. మండల టిడిపి అధ్యక్షులు టి, మస్తాన్ బాబు, నాయకులు మల్లికార్జున్ నాయుడు, వెంకటేశ్వర్లు నాయుడు, కె. మస్తానయ్య, శ్రీనివాసులు, సురేష్ ఉన్నారు.



మూడు రోజులుగా నిలిచిన నీటి సరఫరా

చెడిపోయిన మోటార్లు- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మున్సిపాలిటీలోని అనందపురం, శ్యామరపాలెం గ్రామాలకు గత మూడు రోజులుగా తాగునీరు సరఫరా కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దొండపాడు గ్రామం వద్ద ఉన్న మన్నేరు నుంచి పైప్‌లైన్ ద్వారా అనంతపురం, శ్యామరిపాలెం గ్రామాలకు తాగునీరు సరఫరా అవుతుంది. దొండపాడు గ్రామం వద్ద మన్నేట్లో ఉన్న బావి నుంచి నీటిని పెపు లైన్ ద్వారా తరలిస్తారు. దొండపాడు వద్దన్న రక్షిత మంచినీటి పథకం మోటారు చెడిపోయింది. గత మూడు రోజులుగారిపేర్ చేయకపోవడంతో నీటి సరఫరా నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం మున్సిపల్ అధికారులు దష్టికి తీసుకెళ్లినా స్పందించలేదని ప్రజలు చెబుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి మోటార్లు రిపేరు చేస్తే తాగునీటి సమస్య పరిష్కారం అవతుందని ప్రజలు భావిస్తున్నారు.

'ఇంటూరి' ఆధ్వర్యాన తాగునీరు సరఫరా

:కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు ఆనందపురం గ్రామంలో 3 రోజుల నుంచి మంచినీటి సరఫరా నిలిచిపోయింది. మున్సిపాలిటీ అధికారులకు ఫోన్ చేసినా సరైన స్పందన లేకపోవడంతో గ్రామస్తులు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. గ్రామస్తుల అవస్థలు తెలు సుకున్న కందుకూరు నియోజవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు వెంటనే స్పందించి ట్యాంకర్ ద్వారా ఆదివారం నీటి సరఫరా చేయించారు. గ్రామస్తులు నాగేశ్వరావుకు కతజ్ఞతలు తెలిపారు.



నీరు సరఫరా చేస్తున్న ఇంటూరి వాహనం

టిడిపిలో పలువురు చేరిక

నెల్లూరు అర్బన్ : నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 35, 36 డివిజన్లకు చెందిన చాంద్ బాషా, శివ వారి మిత్రబందం రూరల్ ఎంఎల్ఏ కార్యాలయంలో రూరల్ ఎంఎల్ఏ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో ఆదివారం టిడిపిలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంఎల్ఏ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలంటే మళ్ళీ చంద్రబాబు నాయుడు సిఎం కావాల్సిన అవస రముందన్నారు. 60 రోజుల్లో టిడిపి -జనసేన కూటమి అధికారంలోకి వస్తుం దన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజా నాయుడు, తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి వడ్లమూడి రమేష్ చౌదరి, టీడీపీ నాయకులు షంషుద్దీన్, షేక్ రసూల్, సతీష్, బాదుల్లా, భాస్కర్, గజారా నరేష్, నాగేంద్ర, గిరి, సురేష్, మల్లికార్జున, గోపాల్, నాని, సురేంద్ర ఉన్నారు. అదేవిధంగా 20, 21, 22వ డివిజన్లకు చెందిన స్థానికులు ఆదివారం రూరల్ ఎంఎల్ఏ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. కండువా కప్పి పార్టీలోఇక ఆహ్వానించారు. క్లస్టర్ ఇంఛార్జి కంటే సాయి బాబా, టీడీపీ నాయకులు యోగానందం, యానాది రెడ్డి, కోటి రెడ్డి, సురేంద్ర రెడ్డి సుబ్బరాజు, జయచంద్ర ఉన్నారు.

పెన్షనర్లకు సన్మానం

నెల్లూరు : జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పలువురు పెన్షనర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం నగరంలోని మినిబైపాస్ రోడ్డు సమీపంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎపిఆర్‌పిఎ జిల్లా కార్యదర్శి జి.చంద్రమౌళి అధ్యక్షత వహించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పిడిఎఫ్ ఎంఎల్‌సి షేక్ సాబ్జీ, ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ హక్కుగా పోరాటం చేసి సాధించిన డిఎస్ నకారాలకు అంజలి ఘటించారు. సీనియర్ పెన్షనర్లు పి.లక్ష్మి నరసిం హరావు, సిహెచ్ నాగభూషణం, జి.చంద్రమౌళీ, పి. జయ ప్రకాష్‌లను సన్మానించారు. ఆర్‌టిసి రిటైర్డు ఉద్యోగుల సంఘ కార్యదర్శి ఎం.ఆర్ రెడ్డి, నిప్పో పెన్షనర్స్ సంఘం నాయకులు పి.దయాకర్ పాల్గొన్నారు.

నేడు రౌండ్‌టేబుల్ సమావేశం : ఆవాజ్

నెల్లూరు : డిసెంబర్ 18న మైనారిటీ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నేడు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తు న్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.నేడు ఉదయం 10 గంటలకు మినిబైపాస్‌రోడ్డు సమీపంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో ఈ రౌండ్‌టేబుల్ సమా వేశం జరుగుతుందన్నారు. మైనారిటీ సోదర, సోదరీమణులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

టిడిపి విజయం ఖాయం : నారాయణ

నెల్లూరు సిటీ : గాయత్రి మాత అమ్మవారి దయతో 2024లో రాష్ట్రంలో టిడిపి విజయ దుందుభి మోగించడం ఖాయమని, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని మాజీ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు విఆర్‌సి కళాశాల ప్రాంగణంలో రాష్ట్రీయ జాగరణ శంఖల ముంబాయి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాయత్రి మహాయజ్ఞంలో ఆదివారం మాజీ మంత్రి పొంగూరు నారాయణ పాల్గొన్నారు. రాష్ట్రీయ జాగరణ శంఖల ముంబయి వారి ఆధ్వర్యంలో 51 కుండీల గాయత్రీ మహా యజ్ఞాన్ని తోట భవాని ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. సుమారు రెండు వేల మంది పైబడి యజ్ఞపూజలకు హాజరయ్యారు. యజ్ఞ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ మంత్రి పొంగూరు నారాయణకు నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ పాల్గొన్నారు.



వైసిపిపై నిందలు సరికాదు

ప్రజాశక్తి-కందుకూరు : దొంగ ఓట్ల సంస్కతి టిడిపిదే. దొంగ ఓట్లను చేర్చుకునే సంస్కతి ముమ్మాటికి టిడిపిదేనని, చేసే తప్పును వైసీపీ మీదకు నెట్టడం అహేతుకమైన చర్యని ఆ పార్టీ కందుకూరు మండల జెసిఎస్ కన్వీనర్ చీమల వెంకట రాజా ఘాటుగా విమర్శించారు ఆదివారం సాయంత్రం స్థానిక వైసిపి కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో రాజా మాట్లా డారు. ఎమ్మెల్యే మహీధర్ రెడ్డిని విమర్శించడం వల్ల ఖ్యాతి పొంద వచ్చనే దుగ్ధతో ఇంటూరి నాగేశ్వరరావు వ్యవహరించడాన్ని ప్రజలు చీదరించుకుంటున్నారనాన్ర. వైకాపా పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ ,జె సి ఎస్ కోఆర్డినేటర్ ఎం కిషోర్ మాట్లాడారు. వైకాపా గణేశం గంగిరెడ్డి ఉన్నారు.

బంకు దగ్ధం

తోటపల్లిగూడూరు : అర్ధరాత్రి సంభవించిన అగ్ని ప్ర మాదంలో ఓ కిరాణా బంకు పూర్తిగా మంటలకు ఆహుతయింది. దీంతో వంటరి మహిళ జీవనాధారాన్ని కోల్పోయి వీధిన పడింది. ఈ అగ్నిప్ర మాదంపై బాధితురాలు అను మానం వ్యక్తం చేశారు. పోలీసులు వివరాల మేరకు తోటపల్లి గూడూరు మండలం, ఇస్కపాలెం దళితవాడకు చెందిన ఒంటరి మహిళ వాణి బంకు పెట్టు కొడుకొని పోషిస్తూ జీవనం సాగిస్తోంది. శనివారం రాత్రి బంకు మూసి ఇంటికి వెళ్ళింది. అర్ధరాత్రి బంకుకు మంటల అంటుకుని పూర్తిగా కాలిపోయింది. కేవలం స్థలం వివాదంతోనే ఉద్దేశపూర్వంగా తన బంధువులే బంకుకు నిప్పంటించి ఉంటారని బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దళిత, గిరిజనులను మోసగించిన సిఎం

తోటపల్లిగూడూరు : సిఎం జగన్మోహన్ రెడ్డి ఎస్‌సి, ఎస్‌టిలను నయ వంచనకు గురిచేస్తున్నారని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్. మల్లి విమర్శించారు. ఆదివారం అయన మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా తోటపల్లిగూడూరు గిరిజన కాలనీలో మల్లి మాట్లాడుతూ దళిత గిరిజనులను సీఎం ఎల్లవేళల మోసం చేయలేరన్నారు. సివిల్ సర్వీస్ గ్రూప్-1, 2 లకు సిద్ధపడుతున్న అభ్యర్థులకు రాష్ట్రంలోని శిక్షణ కేంద్రాలను సిఎం ఎత్తేశారన్నారు. ఆయన తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సివిల్ సర్వీస్‌కోచింగ్ సెంటర్స్ ఏర్పాటు చేసి నిధులు అందజేశారని గుర్తు చేశారు.దళిత, గిరిజనులను మోసం చేసిన సిఎం జగన్మోహన్ రెడ్డికి రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదన్నారు. డిఎస్ఎస్ ప్రతినిధులు ముక్కు మోహన్‌రావు, బ్రహ్మయ్య, జెడ్డా వాసు, కాకాణి వెంకయ్య ఉన్నారు.

నాగబాబును కలిసిన అలహరి



ప్రజాశక్తి-కావలి : ఉమ్మడి నెల్లూరు జిల్లా సమీక్షా సమావేశాలకు నెల్లూరు విచ్చేసిన జనసేన ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబును ఆదివారం ముఖ్య నాయకుల సమావేశంలో భాగంగా కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అలహరి సుధాకర్ కలిసి, శాలువాతో సత్కరించారు.

కూలీలను పట్టించుకోని ప్రభుత్వాలు

ప్రజాశక్తి-కొడవలూరు



మాట్లాడుతున్న వ్యకాసం రాష్ట్ర కార్యదర్శి వి వెంకటేశ్వర్లు

కోసం తెచ్చిన ఉపాధి హామీ చట్టం కూడా రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల నీరుగారిపోయే పరిస్థితి నెలకొందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి నిధులు కోత పెట్టడంతో ఉపాధి పనులు లేక సొంత గ్రామాల్లో ప్రజలు బతకలేక వలసలు పోయే పరిస్థితి ఉందని తెలిపారు. మరోవైపు విద్య, వైద్యం అందక బతుకు జీవుడా అని పట్టణాలకు వలసలు వెళుతున్నారు. వ్యవసాయ కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, వారి హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ కార్మికుల కోసమే నిరంతరం కృషి చేస్తున్న ఆల్ ఇండియా కేంద్రాన్ని బిజెపి ప్రభుత్వం నిర్ధాక్షణంగా ఖాళీ చేయించిందని తెలిపారు. కేంద్రంలో వ్యవసాయ కార్మికులకు నిలువు నీడ లేకుండా ఉందని తక్షణమే వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయానికి ఒక ఆఫీసు నిర్మాణం చేసుకోవాలని తెలియజేశారు. ... రవణమ్మ, తంబి రమణయ్య, తాటిపోయిన మస్తానయ్య, కోరికల విజయమ్మ, గుండాల రవణమ్మ, సిఐటియు నాయకులు గోనె దయాకర్, కార్మిక సంఘం నాయకులు వడ్లపూడి నరసయ్య, మండల కార్యదర్శి ఎస్‌కె మహబూబ్ బాషా, కాకి శివయ్య, చిట్టిబాబు, మన్నెం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



ఆదమరిస్తే అంతే..

ప్రజాశక్తి-అల్లూరు : ఆదమరిస్తే చాలు.. ఇక అంతే.. మురుగు గుంతలో పడిపోతాం.. కనీసం పైకప్పు కూడా లేని ఈ డ్రెయినేజీ కాలువ అల్లూరు బస్టాండ్ బజారు రోడ్డు మధ్యలో ఉంది. ఎవరైనా చూసుకోకుండా వాహనం నడిపితే ప్రమాద బారిన పడక తప్పదని పలువురు వాపోతున్నారు. ఈ పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, వృద్ధులు, అనేక ద్విచక్ర వాహనాలు, కార్లు నిత్యం ఏదో ఒక ప్రమాదం చోటు చేసుకుంటూనే ఉంది. పలు మార్లు ఆటోవాళ్లు, వాహనదారులు ప్రభుత్వ అధికారులకు విన్నవించుకున్నా ఫలితం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నగర పంచాయతీ ఈ విషయంపై నగర పంచాయతీ కమిషనర్ ను వివరణ కోరగా కాంట్రాక్టర్లు తమ దృష్టికి తీసుకు రాలేదని, వస్తే చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

కల్లుగీత కార్మికుడికి ఆర్థికసాయం

ప్రజాశక్తి-కోవూరు : ... నాయకుడు గౌడ సేవా సమితి ట్రస్ట్ వ్యవస్థాపకుడు వ్యవస్థాపక అధ్యక్షుడు కోసూరు గోవిందయ్య గౌడ్ ఆశయ సాధనలో భాగంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోసూరు రాజు శేఖర్ గౌడ్ పర్యవేక్షణలో జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తోట ప్రభాకర్ గౌడ్ గాయపడిన కల్లుగీత కార్మికుడికి రూ.10వేలుఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గౌడ్ సంఘం సభ్యులు దాసరి వెంకటేశ్వర్లు రావుల చిరంజీవి కోసూరు చిన్న గోవిందు సొసైటీ ప్రెసిడెంట్ మారుబోయిన సుబ్బారావు ప్రెసిడెంట్ మడపర్తి శేఖరు పంతంగి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల ఆందోళన



ప్రజాశక్తి-ఉలవపాడు : ఉలవపాడు ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ఆదివారం సెలవు దినం అయినప్పటికీ ఆరవ రోజున ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆరు రోజుల నుండి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కరించండని మొరపెట్టుకున్నప్పటికీ ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. సమస్యల పరిష్కారానికి పూనుకోకుండా వారిపై బెదిరింపులకు దిగి సెంటర్లలో తాళాలు పగలగొట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అంగన్‌వాడీ నేతలు కే శ్రీదేవి, ఎల్ బాలకోటమ్మ, దార్ల వెంకట రమణ, ఎస్, నారాయణమ్మ, మార్తమ్మ, ప్రవీణ పాల్గొన్నారు.

గిరిజనులకు అన్నదానం

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని బుడంగుంట గిరిజన కాలనీలో నివసిస్తున్న రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబాలకు మీకోసం స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దిలీప్‌కుమార్ రాయపాటి ఆధ్వర్యంలో అమెరికాలోని అకర్మన్ టెక్నాలజీ అధినేత కట్టా నోయల్‌రాజ్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం చికెన్ బిర్యాని పంపిణీ చేశారు. కార్యక్రమంలో దిలీప్ కుమార్ రాయపాటి మాట్లాడుతూ ఖండాంతరాలు దాటి సుదూర ప్రాంతంలో ఉన్నప్పటికీ తన పుట్టిన పరిసర ప్రాంతాల్లో పేదలకు సహాయం చేయాలనే పేదల ఆకలి నింపడం చాలా సంతోషమని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజేష్, నోయల్ కుమారుడు ఆరెన్ త్యాగరాజ్, మీకోసం సంస్థ అధ్యక్షులు శ్రీనివాసులు ఆవులమంద, విశ్రాంత ఉద్యోగి అనుపల్లి రమణయ్య, నందిపాటి రమేష్, సోమిశెట్టి బ్రహ్మయ్య, రెహమాన్, నోయల్ పాల్గొన్నారు.



నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-కావలి : సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో ఆదివారం సంస్థ సంరక్షణలో ఉన్న ఇద్దరు చిన్నారులు సమియ, సఫియ, లకు ఘనంగా పుట్టిన రోజు వేడుక నిర్వహించి, అనంతరం వారికి నిత్యావసర వస్తువులు బియ్యం వితరణ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ కొత్త.అమూల్య రవికుమార్, డాక్టర్ బెజవాడ రవికుమార్, ప్రధానోపాధ్యాయులు నేలటూరి శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కొత్త.అమూల్య రవికుమార్ మాట్లాడుతూ పుట్టినరోజు జరుపుకుంటున్న చిన్నారులను వారి అన్నయ్య వదినలు డాక్టర్ బెజవాడ వినీల్ - డాక్టర్ బెజవాడ విశాలాక్షి సంయుక్త సేవాసంస్థ ద్వారా దత్తత తీసుకొని చదివిస్తూ సంరక్షిస్తూ ఉన్నారని తెలిపారు. వారు అమెరికాలో ఉండి రాలేకపోవడంతో వారి తరపున తాను వచ్చి ఈ చిన్నా రులకు పుట్టినరోజు వేడుక నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని తెలిపారు. తాము కూడా మంజుల, మధుబాబు అనే ఇద్దరు పిల్లల్ని ఈ సంస్థ ద్వారా దత్తత తీసుకొని చదివిస్తూ సంరక్షిస్తూ ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్న సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్రను అభినందించారు. కార్యక్రమంలో సంస్థవ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలు, వారి సంరక్షకులు పాల్గొన్నారు.

బాధితురాలికి ఆర్థికసాయం

ప్రజాశక్తి-కావలి : పట్టణంలోని వెంగళరావు నగర్‌లో విట్స్ ఇంజనీరింగ్ కళాశాల వద్ద టిఫిన్ సెంటర్ నడుపుతూ అగ్ని ప్రమాదానికి గురైన నేలపాటి లీలావతి అనే మహిళ దీనస్థితిపై ఎంఎల్‌ఎ తక్షణ స్పందనతో రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ మహిళ టిఫిన్ సెంటర్ అగ్నిప్రమాదంలో దగ్ధం కాగా.. పరామర్శించిన ఎంఎల్‌ఎ వెంటనే తనవద్ద ఉన్న రూ.10వేలను సాయం చేశారు.

రూ.15వేలు ఆర్థికసాయం

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని వెంగళరావునగర్ 18వ వార్డు జంగాల కాలనీలో ఇటీవల అగ్నిప్రమాదానికి గురైన దుడ్డు వరలక్ష్మి కుటుంబానికి సదరు వార్డు టిడిపి మహిళ నాయకురాలు "శానం సువర్ణలక్ష్మి" గత వారం రోజుల నుండి ఆ కుటుంబానికి అండగా ఉంటూ, అన్ని విధాలుగా ఆదుకుంటున్నారు. ఆదివారం శానం సువర్ణలక్ష్మి ఆధ్వర్యంలో మలిశెట్టి విజయలక్ష్మి, కుందుర్తి సునీత, కావేటి సుశీలమ్మ, షేక్.హాసిని, లింగం రజిత, వరలక్ష్మి కుటుంబానికి ధైర్యంచెప్పి రూ.15వేలు ఆర్థికసాయం అందజేశారు. వరలక్ష్మి కుటుంబానికి అండగా ఉంటామని హామీనిచ్చారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని రేవూరులో డాక్టర్ ప్రమీల రామ్‌గోపాల్ ఆదివారం నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. తన గ్రామంపై మమకారంతో 7సంవత్సరాలుగా ప్రతి 3నెలలకొసారి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహి స్తూ పలువురు ప్రముఖ వైద్య నిపుణులైన ప్రమీల రామ్‌గోపాల్ వైద్య పరీక్షలు నిర్వహిం చి నెలకు సరిపడా మందులు ఉచితంగా అందజేశారు. దాదాపు 500 మందికి పరీక్షలు నిర్వహించారు. కాకూరు రామలింగారెడ్డి, కేత సుబ్బారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



వైసిపి అభ్యర్థుల గెలుపునకు కృషి



ప్రజాశక్తి-బిట్రగుంట

రాబోవు ఎన్నికలల్లో కావలి ఎంఎల్‌ఎగా రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని, నెల్లూరు పార్లమెంట్ సభ్యులుగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీ సాధించేందుకు తీసుకోవాల్సిన కార్యక్రమాలపై మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు చర్చించారు. బోగోలు వైసిపి కార్యాలయంలో ఆదివారం బోగోలు పంచాయతీ, విశ్వనాధరావుపేట పంచాయతీ వైసిపి ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరరఘు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లేలా ప్రతీకార్యకర్త ఒక సైనికుడిగా పనిచేసి పార్టీ గెలుపుకు మనమందరం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు తూపిరి పెంచలయ్య, తుమ్మల రమణయ్య, పాశం రవి, గండూరి శ్రీనివాసులు, ఏకే సుందర్ రాజ్, మద్దిబోయిన శేఖర్, చిన్ని, నాయబ్ రసూల్, మన్నన్ భాషా, నవాజ్, షమీవుల్లా, షేక్ రఫీ, మహబూబ్ బాషా, శ్రీనివాసులు, మునగాల జనార్ధన్ రెడ్డి, తోటపల్లి సాగర్, రఘురాం రెడ్డి, దగడ వెంకటేశ్వర్ రెడ్డి, రాపూర్ వెంకటేశ్వర్ రెడ్డి, అద్భుత రాజ్, కుందుర్తి శ్రీనివాసులు, నిర్మల్ కుమార్, సుధీర్, వెంకయ్య, బాబ్జీ, మధు, రాజా, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ముగింపు సభ జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కావలి



మాట్లాడుతున్న మాలేపాటి సుబ్బానాయుడు

విజయ నగరం జిల్లా, నెల్లిమర్ల నియోజక వర్గం, భోగా పురం మండలం, పొలిపల్లి గ్రామం, భూమాతా లేవుట్‌లో 20వ తేదీన జరిగే యువ గళం పాదయాత్ర ముగింపు సభ కార్యక్రమానికి కావలి నియోజకవర్గం నుండి అత్యధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొనాలని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం కావలి నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో టిడిపి శ్రేణులతో సమావేశం నిర్వహించారు. పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపు సభకు కావలి నియోజకవర్గం నుండి తరలి వెళ్లేందుకు అత్యధిక సంఖ్యలో వాహనాలను ఏర్పాటు చేయాలని తీర్మానించారు. 500మందికి తగ్గకుండా తరలి వెళ్లాలని ప్రణాళికలు రూపొందించారు. అదేవిధంగా ఆంధ్ర రాష్ట్రానికి తిరిగి ముఖ్యమంత్రిగా నారా చంద్ర బాబునాయుడు రావాలని, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అదిఒక్క చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని, యువతకు నారా లోకేష్ సారథ్యంలో ఎంతోమేలు కలుగుతుందని తెలియజేశారు.

ఎస్‌ఐగా అనూష బాధ్యతలు

ప్రజాశక్తి-సీతారామపురం



ఉదయగిరి సర్కిల్ పరిధిలోని సీతారామ పురం మండలం పోలీసు స్టేషన్‌లో నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పత్తిపాటి అనూషా ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్‌ఐకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర అక్రమాలను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు.

దుప్పిని కాపాడిన జాలర్లు

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని సోమశిల జలాశయంపై తట్టు ప్రాంతం నుండి నీటి ప్రవాహానికి కొట్టుకుపోతున్న దుప్పిని జాలర్లు రక్షించారు. అనంతరం అటవీ బీట్ ఆఫీసర్ మహేష్‌కు సమాచారం అందించారు. ఆయన జలాశయ ప్రాంతానికి వెళ్లి దుప్పిని స్వాధీనం చేసుకొని అభయారణ్యంలో వదిలిపెట్టారు.



అంగన్‌వాడీల ఉద్యమంతోనే వైసిపి పతనం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

అంగన్‌వాడీల ఉద్యమంతోనే వైసిపి పతనానికి నాంది అని కోవూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి దుయ్యబట్టారు. ఆదివారం మండలంలోని పల్లిపాడు గ్రామంలో ప్రతీఅడుగు ప్రజలు కోసమే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లిపాడు గ్రామస్తులు దినేష్ రెడ్డికి స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తాము చేసే ప్రజా సంక్షేమ కార్యక్రమాలు గూర్చి వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నర సంవత్సరం కావస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలు విస్మరించి అన్ని వర్గాల ప్రజల నుంచి వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకత ఉందన్నారు. అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను ఇప్పటివరకు ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. అంగన్‌వాడీలకు తెలంగాణ కన్నా రూ.1000 ఎక్కువ ఇస్తానన్న జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు వరకు ఆ ఊసే తేలేదన్నారు. అంగన్‌వాడీల కనీస డిమాండ్ లైన మౌలిక వసతులు, రూ.26వేల వేతనం, సుప్రీంకోర్టు ఆదేశానుసారం గ్రాడ్యుటీ, రిటైర్మెంట్ బెనెఫిట్స్ వంటి వాటిని అడిగితే ఇప్పటివరకు జగన్ ప్రభుత్వం వాటిని పట్టించుకున్న పపాన పోలేదన్నారు. టిడిపి హయాంలో 18401 కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.



మహిళతో మాట్లాడుతున్న పోలంరెడ్డి దినేష్‌రెడ్డి

నాడు-నేడు కింద అంగన్‌వాడీ భవనాలను ఆధునికీకరణ చేస్తానన్న జగన్మోహన్ రెడ్డి వాటిని విస్తరించారన్నారు. అంగన్‌వాడీల ఆర్తనాదాలు కనిపించలేదా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అంగన్‌వాడీల డిమాండ్స్ అన్ని నెరవేస్తామని హామీనిచ్చారు. పల్లిపాడు గ్రామంలో ముఖ్యంగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని అధికారులను ఎన్నిసార్లు ప్రశ్నించిన నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పనికిరాని కాగితాలను పెట్టుకుని ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర చౌదరి, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి చెంచు కిషోర్‌బాబు, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత రైతులను ఆదుకోవాలి : టిడిపి

ప్రజాశక్తి-ఉదయగిరి



మాట్లాడుతున్న చెంచలబాబుయాదవ్

నియోజకవర్గంలో మిచాంగ్ తుపాన్ కారణంగా పంట నష్టపోయిన బాధిత రైతులను తక్షణమే ఆదుకోవాలని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్‌పి మాజీ చైర్మన్ చెంచలబాబు యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ వరికుంటపాడు, దుత్తలూరు, వింజమూరు, కలిగిరి, కొండాపురం, జలదంకి మండలాల్లో అరటి, ఆకు తోట, మినుము, పొగాకు, బొప్పాయి, వరి, వేరుశనగ పండించిన రైతులకు తీవ్రనష్టం జరిగింది కానీ రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో నష్టపరిహారం చెల్లించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని దుయ్యబట్టారు. ముఖ్యంగా అరటి ఆకుతోట రైతులు ఇతర రైతులు తీవ్రంగా నష్టపోయారు కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన తమలపాకు రైతులకు ఎకరాకు 40000 అరటి రైతులకు రూ.40వేల వరిపొగాకు రైతులకు ఎకరాకు 30000 ఇతర పంటల ఎకరాకు రూ.20వేలు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని టిడిపిగా డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే పాత్ర బ్యాంకు రుణాలను రీషెడ్యూల్ చేసి వడ్డీ లేని రుణాలను మంజూరు చేసి రైతుపక్షాన వైసిపి ప్రభుత్వం నిలవాలన్నారు.

పేదలకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : క్రిస్మస్ పండుగ నేపథ్యంలో రిలీఫ్ గో స్టిల్ చర్చి ఆధ్వర్యంలో పలువురు పేద మహిళలకు ఆదివారం పాస్టర్ స్టీఫెన్ చీరల పంపిణీ చేశారు. గత కొన్నేళ్లుగా చర్చి తరపున పేద మహిళలకు సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించి బట్టల పంపిణీ చేయడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నట్లు స్టీఫెన్ తెలిపారు. అందులో భాగంగా ఈ ఏడాది టిడ్కో భవనాలలో నెల్లూరు పాలెం, గిరిజనకాలనీలో పేద మహిళలకు చీరలు అందజేశామన్నారు. కార్యక్రమంలో సయోమన్, రమణయ్య, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్కాలర్‌షిప్ పరీక్షలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పట్టణంలోని సెయింట్ మేరీస్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో కృష్ణచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ పర్వతరెడ్డి రానా ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం 10వ తరగతి విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు మెమోంటో ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థులకు పదో తరగతి పరీక్షలకు ఎలా సిద్ధం కావాలో తెలియజేశారు. కార్యక్రమంలో రానా ప్రమోద్ రెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ ప్రయివేట్ ఉపాధ్యా సంఘ అధ్యక్షుడు వంటేరు మల్లికార్జున, విద్యార్థులకు మొమెంటో ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

ధ్యానంతో ఆరోగ్యం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ప్రతిఒక్కరూ ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని సీనియర్ పిరమిడ్ మాస్టర్ రాఘవేంద్రరావు నాయుడుపేట వారితో అద్భుతమైన సౌత్ విజ్ఞానం ధ్యానం తరగతులు నిర్వహించారు. ఆదివారం ఉదయం ఆత్మకూరు పట్టణంలోని శ్రీ షిరిడి సాయి పిరమిడ్ ధ్యాన కేంద్రంలో ధ్యానం క్లాసులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గంలో అన్ని గ్రామాల ధ్యానులు ప్రజలు విద్యార్థులు పాల్గొని అద్భుతమైన మనశ్శాంతిని, ఆరోగ్యాన్ని పొందాలని తెలిపారు. ఈ పిరమిడ్ నిర్వాహకులు డాక్టర్ సుబ్రహ్మణ్యం, మొరంరెడ్డి వెంకటేశ్వర్లు కోరారు.

పలుచోట్ల ఘనంగా పెన్షనర్ల దినోత్సవం



ప్రజాశక్తి-కావలి : కావలి తాలూకా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక పెన్షనర్ల భవనంలో ఆదివారం జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల రమణయ్య అధ్యక్షత వహించారు. సభలో గత కార్యక్రమాల నివేదికను కార్యదర్శి ప్రవేశపెట్టారు. కోశాధికారి ఎపూరు వెంకయ్య 2022-23 సంవత్సర ఆడిట్ రిపోర్ట్‌ను, ఆర్థిక నివేదికను సమర్పించారు. సభ ఈ నివేదికలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా పెన్షనర్లకు నిర్వహించిన ఆటలపోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. అనంతరం 75యేళ్లు నిండిన పెన్షనర్లకు ఘనంగా సన్మాన, సత్కార కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ఆకుల రమణయ్య మాట్లాడుతూ పెన్షనర్లు సభత్వం పెంచుకోవాలని, ఐక్యతగా ఉండాలని, సమాజంలో సంఘ సేవా క్రమంలో ఆక్టివ్‌గా చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాలలో సంఘ ప్రధాన కార్యదర్శి సాయిరాంసింగ్, కోశాధికారి ఎపూరు వెంకయ్య, సహాధ్యక్షులు రవికుమార్, అదిశేషులు, వరప్రసాద్, రఘురామయ్య, శ్రీనివాసులు, తదితర కార్యదర్శి వర్గ సభ్యులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: 30 సంవత్సరాలకు పైగా ప్రభుత్వ విధులను నిర్విరామంగా నిర్వర్తించి జీవిత చివరి సమయాలలో ఒకరిపై ఆధారపడకుండా జీవించేందుకు ఉండాల్సిన పెన్షన్, ఇదేదో ప్రభుత్వాలు ఉచితంగా ఇచ్చే భిక్షగా అభిప్రాయ పడడం సరికాదని పలువురు విశ్రాంతి ఉద్యోగ ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఆదివారం ఆత్మకూరు ట్రెజరీ కార్యాలయంలో జాతీయ పెన్షనర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎటిఒ రవికుమార్, రిటైర్డ్ లెక్చరర్ వివి రమణారెడ్డి పాల్గొన్నారు. అనంతరం విశ్రాంత ఉద్యోగ ఉపాధ్యాయ సంఘంలోని సుమారు పదిమందికి ఘనంగా సన్మానం నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగులు ప్రశాంత జీవనం సాగిస్తున్నారంటే డిఎస్ నకారా కృషి ఫలితమేనని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ విధానాలు పెన్షన్ ఇవ్వడం ఎందుకు పెన్షన్ ఇచ్చే విషయంలో సమూలమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయని కొంతమంది మేధావులు కూడా విశ్రాంతి ఉద్యోగ ఉపాధ్యాయులపై సరైన అవగాహన లేకుండా అసంధర్భంగా మాట్లాడుతున్నారని ఉద్యోగ సంఘం నాయకులు తెలిపారు. ఆత్మకూరు రిటైర్డ్ ఉద్యోగుల ఉపాధ్యాయుల సంఘం నాయకులు రామ్మూర్తి, మణి, ప్రసాద్, సుధాకర్ రావు, రమణయ్య మాట్లాడారు. కార్యక్రమాన్ని రిటైర్డ్ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘ నాయకులు అన్నం నారయ్య, చాంద్ భాషా, సాదిక్ హుస్సేన్, లక్కు కృష్ణప్రసాద్ నిర్వహించారు.



కాపుల సంక్షేమానికి కృషి చేస్తా..

ప్రజాశక్తి-కావలి : కాపుల సంక్షేమం కోసం అన్ని విధాలా కృషి చేస్తానని ప్రముఖ పారిశ్రామికవేత్త పసుపులేటి సుగుణమ్మ పేర్కొన్నారు. కావలిలో జరిగిన" కాపుల ఆత్మీయ సమ్మేళనం"లో ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా పసుపులేటి సుగుణమ్మను కాపు సంఘ నేతలు సత్కరించారు. ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ ఎన్.ప్రభాకరనాయుడు, దామిశెట్టి పూర్ణయ్య, అలహరి కొండయ్య కుమార్, తోట వెంకటేశ్వర్లు, చింతాల వెంకట్రావు, సాదు శ్రీధర్, బాబు రావు, తోకల వెంకటేశ్వర్లు, దేవరకొండ శ్రీను, బెల్లం కొండ వెంకటేశ్వర్లు, ఒగిరాల సుధాకర్ ఒగిరాల రాంబాబు, పబ్బా సాయి, సమ్మను వెంకట సుబ్బయ్య, నిమ్మలపల్లి సీనయ్య, స్వర్ణాంధ్ర మహేష్, కాపు పెద్దలు జయప్రదం చేశారు.

విశ్వోదయ పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవం

ప్రజాశక్తి-కావలి : కావలి విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాలలో 1973 ఎస్.ఎస్.సి. బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం స్వర్ణోత్సవ సమావేశం స్థానిక పి.హరిశ్చంద్రా రెడ్డి కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి ఆనాటి గురువులు మధుసూదనరావు, సుధాకరరావులను ఘనంగా సన్మానించారు. కావలి పౌరులు అన్నదాత మణి, ఖాదీరబాబులను సత్కరించారు.



నవోదయలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో ఉన్నత ప్రమాణాలతో విద్య బోధించి ఉత్తములుగా తీర్చిదిద్దే విద్యాలయం నవోదయ అని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు అన్నారు. ఆదివారం జరిగిన పూర్వ విద్యార్థుల ససమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. విద్యార్థి దశ నుంచే ఉత్తమ విలువలు, నైపుణ్యం, దేశభక్తి, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, చిత్రలేఖనం, హిందీ, ఇంగ్లీష్, తెలుగు భాషల్లో తగిన నైపుణ్యం ఇలా అన్నింటిలోనూ తర్ఫీదునిస్తూ రాణించేలా చేస్తుందన్నారు. నవోదయ అలుమ్ని అసోసియేషన్ నెల్లూరు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ క్యాంపులో విద్యార్థిని విద్యార్థులకి, బోధనా సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. 1993 నుంచి 2000 (7వ బ్యాచ్) వరకు విద్యాలయంలో చదివిన పూర్వ విద్యార్థులు తమ ఉన్నతికి ఎంతో దోహదం చేసిన స్కూల్‌కి ఉడతాభక్తిగా రూ.3,50,000 వ్యయంతో ఆటోమేటిక్ రోటీ మేకర్ మెషిన్ విరాళంగా ఇచ్చారని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

పటిష్టంగా హెచ్‌ఐవి నియంత్రణకు చర్యలు


ప్రజాశక్తి-నెల్లూరు

హెచ్‌ఐవి మహమ్మారి జిల్లాలో చాపకింద నీరులా వ్యాప్తి చెందుతుంది. ఈ మహమ్మారిని కట్టడి చేసేందుకు, నిర్ధారించి చికిత్సలు అందజేసేందుకు కేంద్ర ప్రభుత్వం నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (న్యాకో) ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఎపి శాక్స్ ద్వారా నిధులు విడుదల చేస్తుంది. ఆ నిధులు వినియోగం.. హెచ్‌ఐవికి గురయ్యే వారి సంఖ్య ప్రతి ఏడాది తగ్గుతుందా.. లేక పెరుగుతుందా అన్న సందేహానికి సమాధానం ఎయిడ్స్ అండ్ లెప్రసీ నివారణాధికారి డాక్టర్ ఎస్‌కె ఖాదర్‌వలీ మాటల్లో..

ప్రశ్న. ఎయిడ్స్, హెచ్‌ఐవి మహమ్మారి జిల్లాలో ఏ విధంగా ఉంది. 2002తో పోల్చుకుంటే ప్రస్తుతం ప్రస్తుతం బాధితుల సంఖ్య తగ్గిందా.. లేక పెరిగిందా..?

జవాబు. హెచ్‌ఐవి, ఎయిడ్స్ బాదితుల సంఖ్య జిల్లాలో గణనీయంగా తగ్గుముఖం పట్టింది. 2002లో ప్రభుత్వ లెక్కల ప్రకారం 17.08శాతం ఉండగా ప్రస్తుతం 0.03 శాతానికి తగ్గింది. 2019-20వ సంవత్సరంలో 1,31,914 మందికి పరీక్షలు నిర్వహించగా 0.7 శాతం మందికి (1007 మందికి) నిర్ధారణ అయింది. 2020-21వ సంవత్సరంలో 70,966మంది అనుమానితులు నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకోగా 577మందికి (0.8శాతం) హెచ్‌ఐవి ఉన్నట్లు గుర్తించారు. 2021-22వ సంవత్సరంలో 1,50,457మందికి నిర్ధారణ పరీక్షలు చేయగా 710మంది (0.5 శాతం) హెచ్‌ఐవితో బాదపడుతున్నట్లు గుర్తించారు. 2022-23వ

ఎయిడ్స్ అండ్ లెప్రసీ నివారణాధికారి డాక్టర్ ఎస్‌కె ఖాదర్‌వలీ



ముఖాముఖి

సంవత్సరంలో 1,91,042 మందికి నిర్ధారణ పరీక్షలు చేపట్టగా 811మంది (0.4 శాతం) హెచ్‌ఐవి ఉన్నట్లు నిర్ధారణ అయింది. 2023-24వ సంవత్సరం (ఈ ఏడాది) 1,10,538 మందికి నిర్ధారణ పరీక్షలు చేయగా 465 మంది (0.3 శాతం) హెచ్‌ఐవితో బాదపడుతున్నట్లు గుర్తించాం. వైద్యశాలకు శస్త్ర చికిత్సల నిమిత్తం వస్తున్న ప్రతి ఒక్కరికీ హెచ్‌ఐవి, ఎయిడ్స్ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నాం.

ప్రశ్న. ఎయిడ్స్, హెచ్‌ఐవి బాధితుల సంఖ్య జిల్లాలో తగ్గుముఖం పట్టేందుకు, బాధితులకు సకాలంలో వైద్యసేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థల ఏ తరహాలో పనిచేస్తున్నాయి. ఈ బాధితులకు ఎటువంటి సహాయ సహకారాలందిస్తున్నారు.?

జవాబు. జిల్లాలో ఎయిడ్స్, హెచ్‌ఐవి నియంత్రణకు స్వచ్ఛంద సంస్థల పనితీరు చాలా బాగా ఉంది. ఈ వ్యాధి ఒకరి నుంచి మరొకరికి రాకుండా ఉండేందుకు ప్రచార, అవగాహన కార్యక్రమాలను నగర, గ్రామీణ ప్రాంతాల్లో క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా సురక్షితం కాని శృంగారం మంచిది కాదన్న విషయంపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నాయి. ఇక హెచ్‌ఐవి, ఎయిడ్స్ బాధితులకు ప్రభుత్వం కల్పిస్తున్న పెన్షన్, బస్‌పాస్‌ల రాయితీల విషయం జిల్లా అధికారులు పరిధిలో ఉంటుంది. తమకు ఎటువంటి సంబంధం ఉండదు.

ప్రశ్న. లెప్రసీ వ్యాధిగ్రస్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి, ఎన్ని రోజుల్లో లెప్రసీ వ్యాధి నయం అవుతుంది..?

జవాబు. ఎవరైనా కుష్టు వ్యాధి లక్షణాలను గుర్తించినా.. అనుమానం వచ్చినా వెంటనే సమీపంలోని కుష్టు వ్యాధి నిర్మూలనా కేంద్రానికి వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవాలి. వ్యాధి తీవ్రతను బట్టి 6 నెలల నుంచి 12 నెలల వరకు మందులు మింగాల్సి ఉంటుంది. ఈ వ్యాధికి గురైన వారు సమాచారాన్ని దాచడం వల్ల వ్యక్తులకు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఎట్టి పరిస్థితుల్లో వైద్యుని వద్దకు వెళ్లి పరీక్షలు చేసుకోవాలి. ఈ వ్యాధి నివారణకు బహుళ ఔషధ (మల్టీ డ్రగ్) చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఈ చికిత్స ఎంతో నమ్మకమైనది. కుష్టు వ్యాధి సోకిన వ్యక్తికి ఒకటి నుంచి ఐదు మచ్చలు ఉంటే వారిని పాసి బ్యాసిల్లరి(పిబి)గా గుర్తిస్తారు. వారికి ఆరు నెలలు చికిత్స ఉంటుంది. కనీసం 9 నెలల్లో కోర్సును పూర్తి చేయాల్సి ఉంటుంది. ఐదు మచ్చలు కంటే ఎక్కువ మచ్చలు ఉంటే వారిని మల్టీ బ్యాసిల్లరి(ఎంబి)గా గుర్తిస్తారు. వారికి 12 నెలలు చికిత్స ఉంటుంది. కనీసం 15 నెలల్లో కోర్సును పూర్తి చేయాలి. దాదాపు రూ.15 వేలు నుంచి రూ.20వేలు వరకు ఖర్చయ్యే మందులను పూర్తిగా ఉచితంగా వ్యాధిగ్రస్తులకు అందిస్తారు. 6 నెలలు నుంచి 12 నెలల వరకు చికిత్స తీసుకుంటే కుష్టు వ్యాధి పూర్తిగా నయమవుతుంది.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట : దగదర్తి మండలం ఉలవపాళ్ల గ్రామస్తులు కొండపల్లి సుబ్బారావు వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు బోగోలు మండలం ముంగమూరు ఆదరణ కేంద్రంలో అనాథలకు ఆదివారం దుప్పట్లు, భోజనం అందజేశారు. ఈ సందర్భంగా సుబ్బారావు కుమారుడు కొండపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ తన తండ్రిగారి వర్ధంతి సందర్భంగా అనాథలకు అభాగ్యులకు సేవ చేసే భాగ్యం కలిగినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం ఆదరణ కేంద్రానికి తమవంతు సహకారం అందిస్తామని, అనాథలను అక్కున చేర్చుకొని మంచి మనసుతో వారికి సేవలందిస్తున్న డైరెక్టర్ డాక్టర్ సింహాద్రి భవానీలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కొండపల్లి శ్రావణి, వెంకటరమణయ్య, హజరత్ బాబు, చైతన్య, తరుణ్, వంశీ, ఆదరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కట్టెపల్లి సింహాద్రి, భవాని, ఆదరణ కేంద్రం సభ్యులు పాల్గొన్నారు.

